Ministry of Cooperation | सहकारिता मंत्रालय
Government of India | भारत सरकार

# NCCT CO-OP NEWS BULLETIN

**Date: 16.04.2024**

| Sr No | Date | Publication | Edition/Language | Page no. | Circulation |
|---|---|---|---|---|---|
| 1. | 12-04-2024 | Evening Post | Jaipur/ Hindi | 6 | 15000 |
| 2. | 13-04-2024 | Dainik Bhaskar | Jaipur/ Hindi | 13 | 503354 |
| 3. | 14-04-2024 | V6 Velugu | Hyderabad/ Telugu | 7 | 142000 |
| 4. | 15-04-2024 | Andhra Prabha | Hyderabad/ Telugu | 7 | 96500 |
| 5. | 16-04-2024 | Sahakar Bhoomi | Andhra Pradesh / Telugu | 9 | 25000 |

| Publication: | Evening Post_pg 06 | Edition: Jaipur | Print |
|---|---|---|---|
| Published Date: | April 11, 2024 | | |

# वित्तीय वर्ष 24 में NCCT के 3,619 सहकारी प्रशिक्षण कार्यक्रमों में 2.21 लाख से अधिक लोगों ने भाग लिया

**नई दिल्ली।** राष्ट्रीय सहकारी प्रशिक्षण परिषद (एनसीसीटी), जिसे सहकारी समितियों के कौशल को बढ़ाने और सशक्त बनाने का काम सौंपा गया है, ने वित्तीय वर्ष 2023-24 के दौरान देश भर में 3,619 प्रशिक्षण कार्यक्रम आयोजित किए, जो अपने 3,140 के लक्ष्य से 15.25 प्रतिशत अधिक है।

31 मार्च, 2024 को समाप्त वित्तीय वर्ष के दौरान, एनसीसीटी ने देश में सहकारी समितियों से जुड़े 2,21,478 लोगों को प्रशिक्षित किया, जो 2,00,000 प्रतिभागियों के लक्ष्य से 10.78 प्रतिशत अधिक है। एनसीसीटी, केंद्रीय सहकारिता मंत्रालय द्वारा प्रवर्तित एक स्वायत्त सोसायटी, सहकारी क्षेत्र में काम करने वाले कर्मियों के लिए सहकारी प्रबंधन और प्रशासन पर ध्यान देने के साथ सहकारी प्रशिक्षण आयोजित करने के लिए जिम्मेदार है।

एनसीसीटी के एक वरिष्ठ अधिकारी के मुताबिक, वर्ष 2022-23 में सभी मोर्चों पर अब तक की सर्वोच्च उपलब्धि दर्ज करने के बाद, एनसीसीटी के प्रयासों के परिणामस्वरूप 2023-24 के दौरान इसे भी पीछे छोड़ दिया गया है - चाहे वह आयोजित प्रशिक्षण और जागरूकता कार्यक्रमों की संख्या के संदर्भ में हो, या प्रशिक्षित प्रतिभागियों की संख्या के संदर्भ में हो, या भारत सरकार की योजनाओं, कार्यक्रमों और नई पहलों के बारे में जनता के बीच जागरूकता फैलाने के लिए सोशल मीडिया का उपयोग के संदर्भ में। 2022-23 के दौरान, एनसीसीटी ने 1,740 कार्यक्रमों के लक्ष्य के मुकाबले देश भर में 3,287 प्रशिक्षण कार्यक्रम आयोजित किए थे। साथ ही प्रतिभागियों की संख्या 43,500 के लक्ष्य की तुलना में 201,507 थी।

अधिकारी के अनुसार, एनसीसीटी ने विभिन्न सोशल मीडिया के उपयोग के माध्यम से सहकारिता मंत्रालय द्वारा की गई पहलों के बारे में जानकारी के प्रसार में बड़ी भूमिका निभाईहै।

एनसीसीटी अधिकारी ने आगे कहा कि 2023-24 के दौरान, कुल प्रतिभागियों में से 70,169 (31.68 प्रतिशत) महिलाएं थीं जिन्होंने प्रशिक्षण और जागरूकता कार्यक्रमों में भाग लिया।

कुल प्रतिभागियों (221478) में से 44 प्रतिशत सामान्य वर्ग से, 13 प्रतिशत एससी वर्ग से, 9 प्रतिशत एसटी वर्ग से और 34 प्रतिशत ओबीसी वर्ग से थे। एनसीसीटी और इसकी प्रशिक्षण इकाइयों ने कई सफल प्रशिक्षु तैयार किए हैं जो आगे चलकर सहकारी नेता और प्रबंधक बन गए हैं। इसके अलावा, एनसीसीटी के प्रशिक्षु प्राथमिक सहकारी समितियों और संघों के बीओडी/सीईओ/सदस्य रहे हैं।

| Publication: | Dainik Bhaskar_pg 13 | Edition: Jaipur | Print |
|---|---|---|---|
| Published Date: | April 13, 2024 | | |

# एनसीसीटी के 3,619 सहकारी प्रशिक्षण कार्यक्रम आयोजित

**नई दिल्ली|** सहकारी समितियों को सशक्त बनाने की दिशा में कार्यरत राष्ट्रीय सहकारी प्रशिक्षण परिषद (एनसीसीटी) ने वित्त वर्ष 2023-24 के दौरान देशभर में 3,619 प्रशिक्षण कार्यक्रम आयोजित किए, जो लक्ष्य से 15.25 फीसदी अधिक है। इस दौरान सहकारी समितियों से जुड़े 2,21,478 लोगों को प्रशिक्षित किया गया। यह लक्ष्य के मुकाबले 10.78 फीसदी अधिक रहे। कार्यक्रम में 70,169 महिलाएं को प्रशिक्षण दिया गया। एनसीसीटी के वरिष्ठ अधिकारी के मुताबिक, वर्ष 2022-23 के दौरान 1,740 के लक्ष्य के मुकाबले देशभर में 3,287 प्रशिक्षण कार्यक्रम आयोजित किए गए थे।

| Publication: | V6 Velugu, Pg 7 | Edition: Hyderabad | Print |
|---|---|---|---|
| Published Date: | April 14, 2024 | | |


2.21 lakh people trained in NCCT

# ఎన్‌సీసీటీలో 2.21 లక్షల మందికి శిక్షణ

**హైదరాబాద్ , వెలుగు:** నేషనల్ కౌన్సిల్ ఫర్ కో-ఆపరేటివ్ ట్రైనింగ్ (ఎన్‌సీసీటీ), సహకార సంఘాలకు నైపుణ్యం, సాధికారత కల్పించడానికి 2023-24లో దేశవ్యాప్తంగా 3,619 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది. ఇందులో 2.21 లక్షల మంది పాల్గొన్నారు. చేనేత, ఫుడ్‌ప్రాసెసింగ్, డెయిరీ వ్యాపారాల వంటి వాటివి సహకార రంగ సంస్థలు అంటారు. భారత ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ప్రజలలో అవగాహనను వ్యాప్తి చేయడానికి సోషల్ మీడియాను కూడా ఉపయోగిస్తున్నామని ఎన్‌సీసీటీ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొన్న వారిలో 70,169 (31.68 శాతం) మంది మహిళలు ఉన్నారు. 2023-24 సంవత్సరంలో, ఎన్‌సీసీటీ, దాని శిక్షణా విభాగాలు అనేక కొత్త అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. అంతర్జాతీయ జాతీయ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలతో భాగస్వామ్యాలు కుదుర్చుకున్నాయి.

| Publication: | Andhra Prabha, Pg 7 | Edition: Hyderabad | Print |
| --- | --- | --- | --- |
| Published Date: | April 15, 2024 | | |


NCCT 3,619 cooperative training program in FY 2024

---

# ఆర్థిక సంవత్సరం 2024లో
# ఎన్‌సీసీటీ 3,619 సహకార శిక్షణా కార్యక్రం

## - కార్యక్రమంలో పాల్గొన్న 2.21 లక్షల మంది

**హైదరాబాద్, ప్రభన్యూస్, ఏప్రిల్ 14 :**

నేషనల్ కౌన్సిల్ ఫర్ కో ఆపరేటివ్ ట్రైనింగ్ (ఎన్‌సీసీటీ), సహకార సంఘాలకు నైపుణ్యాన్ని పెంపొందించడం మరియు సాధికారత కల్పించడంతో పాటు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 3,140 శిక్షణా కార్యక్రమాల లక్ష్యాన్ని 15.25 శాతంతో అధిగమించి 3,619 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది. మార్చి 31, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో, ఎన్‌సీసీటీ దేశంలోని సహకార సంఘాలతో అనుబంధించబడిన 2,21,478 మందికి శిక్షణ ఇచ్చింది. తద్వారా, 2,00,000 మందికి శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో పోలిస్తే 10.78 శాతం పెరుగుదలను నమోదు చేసింది. 2022-23 సంవత్సరంలో అన్ని రంగాలలో అత్యధిక విజయాలను నమోదు చేసిన తర్వాత, ఎన్‌సీసీటీ యొక్క ప్రయత్నాలు - ఇది నిర్వహించిన శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాల సంఖ్య లేదా శిక్షణ పొందిన పాల్గొనేవారి సంఖ్య, లేదా భారత ప్రభుత్వ పథకాలు, వివిధ సామాజిక మాధ్యమాల వినియోగం ద్వారా సహకార మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాల గురించి సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో ఎన్‌సీసీటీ పెద్ద పాత్ర పోషించిఅని అధికారి తెలిపారు. 2023-24 సంవత్సరంలో, ఎన్‌సీసీటీ, దాని శిక్షణా విభాగాలు కూడా అనేక కొత్త అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి, ప్రముఖ అంతర్జాతీయ, జాతీయ సంస్థలు, సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్నాయి.

| Publication: | Sahakar Bhoomi, Pg 9 | Edition: Andhra Pradesh | Print |
|---|---|---|---|
| Published Date: | April, 2024 | | |

The article is about initiatives taken by NCCT



# సహకార శిక్షణ'కు కేరాఫ్.. ఎన్సీసీటీ!

- మానవ వనరుల అభివృద్ధిలో కీలక పాత్ర
- సహకార రంగ ప్రగతికి బహుముఖ సేవలు

కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో దేశవ్యాప్తంగా మానవ వనరుల అభివృద్ధికి, ముఖ్యంగా సహకార సంస్థల అభ్యున్నతికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంలో హైదరాబాద్ లోని ఎన్సీసీటీ (నేషనల్ కోఆపరేటివ్ సెంటర్ ఫర్ ట్రైనింగ్) కీలక పాత్ర పోషిస్తోంది. 1950 నుంచి ఈ సంస్థ తన అప్రతిహత కార్యకలాపాలు సాగిస్తోంది.

'సహకారం ద్వారా సమృద్ధి' అనే కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకార విధానాలపై ఎన్సీసీటీ విస్తృత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ అగ్రి-బిజినెస్ మేనేజ్మెంట్, మేనేజ్మెంట్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబిఎ), హయ్యర్ డిప్లొమా ఇన్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్ (హెచ్ డి సి ఎం) కోర్సులలో అభ్యర్థులకు దీర్ఘకాలిక శిక్షణ ఇస్తోంది. పరిశోధనలు, కన్సల్టెన్సీ విభాగాల్లో సహకరించడంతో పాటు స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాలు కూడా ఎన్సీసీటీ నిర్వహిస్తోంది. గడచిన అయిదేళ్ళ కాలంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎన్నో సెమినార్లు, వర్క్ షాప్ లు, వెబ్ నార్స్ ను ఎన్సీసీటీ నిర్వహించింది. 2018-19 సంవత్సరంలో ఎన్సీసీటీ 126 కార్యక్రమాలు నిర్వహించగా 7835 మంది అధికారులు పాల్గొన్నారు. 2022-23 సంవత్సరంలో 565 కార్యక్రమాలు నిర్వహించగా.. 64,039 మంది సిబ్బంది, అధికారులు వాటిలో శిక్షణ పొందారు.

2018-19 సంవత్సరంలో 160 దీర్ఘకాలిక శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. వీటిలో 5842 మంది అభ్యర్థులు శిక్షణ పొందారు. 2022-23 సంవత్సరంలో నిర్వహించిన 132 కార్యక్రమాల ద్వారా 4364 మంది వివిధ విభాగాల్లో శిక్షణ అందుకున్నారు.

**నాబార్డ్ ద్వారా ప్యాక్స్ కి శిక్షణ..**

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల వ్యాపారాభివృద్ధి / ఆర్థిక బలోపేతానికి అవసరమైన 115 శిక్షణ కార్యక్రమాలను 2019-20 సంవత్సరంలో ఎన్సీసీటీ నిర్వహించింది. వీటిలో 3068 మంది సిబ్బంది శిక్షణ పొందారు. 2022-23 సంవత్సరంలో నిర్వహించిన 280 కార్యక్రమాల ద్వారా 8145 మంది సిబ్బందికి శిక్షణ అందించారు.

**సభ్యులకు అవగాహన సదస్సులు..**

సహకార సంస్థల మనుగడకు సభ్యుల భాగస్వామ్యం అత్యావశ్యకం. ఆయా సంస్థల్లో సభ్యుల భాగస్వామ్యాన్ని మరింత పెంచడానికి అవసరమైన అవగాహన సదస్సులను ఎన్సీసీటీ నిర్వహించింది. 2019-20 సంవత్సరంలో 62 సదస్సులు నిర్వహించగా, 3027 మంది సభ్యులు పాల్గొన్నారు. 2022-23 సంవత్సరంలో 218 సదస్సులు జరిగాయి. 10,964 మంది సభ్యులు వీటిలో పాల్గొని వివిధ అంశాలపై అవగాహన పొందారు.



డా. ఎస్.ఎల్.ఎన్.టి శ్రీనివాస్,
తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్,
సీనియర్ ఫ్యాకల్టీ, ఎన్సీసీటీ హైదరాబాద్.

## కార్యాచరణ ప్రణాళికలు..

కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా ఆయా అంశాలపై ఎన్సీసీటీ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకుంది.

1. జాతీయ సహకార విధానం ముసాయిదా తయారీలో సహకరించడం
2. కేంద్ర ప్రభుత్వం సూచించిన వివిధ పథకాల అమలులో డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ (డిపిఆర్స్) తయారు చేయడం
3. సహకార రంగంలో వివిధ విభాగాలకి సంబంధించి స్థానిక మాతృభాషలో ఒకేషనల్ డెవలప్మెంట్ ప్లాన్స్ (ఒ డి పి ఎస్) రూపొందించడం
4. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సహకారం ద్వారా సమృద్ధి' కార్యక్రమంలో భాగంగా అన్ని రాష్ట్రాల్లోనూ సదస్సులు నిర్వహించడం.. ఎన్సీసీటీ కార్యాచరణ ప్రణాళికల్లో ప్రధానమైనవి.

**సహకార పాడి పరిశ్రమ రంగంలో..**


దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం, దాని అనుబంధ రంగాల్లో ఒకటైన పాడి పరిశ్రమ అత్యధిక ప్రాధాన్యతను కలిగి వుంది. పాల ఉత్పత్తిదారులు సహా పాడి పరిశ్రమలోని సిబ్బంది, అధికారులకు నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పాల ఉత్పత్తిదారుల సహకార వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఈమేరకు 2018-19 సంవత్సరంలో 1284 మంది సిబ్బందికి శిక్షణ ఇవ్వగా, 2022-23 సంవత్సరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో 4136 మంది పాల్గొన్నారు.

**సహకార అర్బన్ బ్యాంకుల సిబ్బందికి..**

సహకార అర్బన్ బ్యాంకులు మరింత అభివృద్ధి చెందేలా సిబ్బందిలో వృత్తి నైపుణ్యాన్ని పెంచి, బ్యాంకింగ్ కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఎన్సీసీటీ నిర్వహించింది. 2018-19 సంవత్సరంలో 115 కార్యక్రమాల ద్వారా 4842 మంది సిబ్బంది, 2022-23 సంవత్సరంలో 156 కార్యక్రమాల ద్వారా 4974 మంది శిక్షణ పొందారు.

అన్ని రంగాలకు కలిపి మొత్తంగా 2018-19 సంవత్సరంలో నిర్వహించిన 1817 శిక్షణ కార్యక్రమాల్లో 62,517 మంది సిబ్బంది పాల్గొన్నారు. 2022-23 సంవత్సరంలో 3287 కార్యక్రమాల ద్వారా 2,01,507 మంది సిబ్బంది శిక్షణను పూర్తి చేసుకున్నారు.

# LOCATIONS OF NCCT INSTITUTES




**NATIONAL COUNCIL FOR COOPERATIVE TRAINING**

(AN AUTONOMOUS SOCIETY PROMOTED BY MINISTRY OF COOPERATION, GOVERNMENT OF INDIA)

3, Siri Institutional Area (3rd Floor), August Kranti Marg, New Delhi-110016

011-41096510 secy-ncct@gov.in www.ncct.ac.in